తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
22 అక్టోబర్ 2025
Follow :

# అధికారుల అండదండలతో అక్రమ కట్టడాల జోరు

- డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు బే ఖాతర్
- నోటీసుల పేరుతో అక్రమవసూళ్లు



**మల్కాజిగిరి, అక్టోబర్21 (జనంసాక్షి) :**
మల్కాజిగిరి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో అడుగడుగునా నిబంధనలకు విరుద్ధంగా భవనాలు వెలుస్తున్నాయి. రెసిడెన్షియల్ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని, వాటిని కమర్షియల్ భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తు ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని అడ్డదారులలో అధికారులు జేబులో వేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలపై వివిధ పత్రికలలో కథనాల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ సంగీత పట్టించుకోవడం లేదు. ప్రజల మొర వినాల్సిన అధికారులు, అక్రమ నిర్మాణదారుల పట్ల ఉదారంగా వ్యవహరిస్తుండటం గమనార్హం. అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి వసూళ్లకు పాల్పడుతున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు.
నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం, కేవలం కంటితుడుపు చర్యగా నోటీసులు జారీ చేసి సరిపెడు తున్నారు. ఈ నోటీసులు జారీ చేయడం, ఆ తర్వాత వాటిపై చర్యలు చేపట్టకపోవడం వెనుక పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. యాప్రాల్ నుండి జవహర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఓ వ్యక్తి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని నాలుగు ఫ్లోర్ లు కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారని పలుమార్లు దినపత్రికలలో వార్తలు వచ్చిన స్థానికులు ఫిర్యాదు చేసిన అధికారులు నోటీసులు జారీ చేసి భారీగా వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రధాన రహదారుల పక్కనే కాకుండా, కాలనీల లోపల కూడా ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. ఈ అక్రమాలకు పూర్తి బాధ్యత వహించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ విధులను విస్మరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, మల్కాజిగిరి సర్కిల్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన భవన నిర్మాణదారులతో పాటు, వారికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోలీసుల బలిదానం దేశానికి గర్వకారణం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 21 (జనం సాక్షి):** పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించే పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల బలిదానం దేశానికి గర్వకారణమని కొనియాడారు. పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని సమాజంలో భద్రత, శాంతిని కాపాడటంలో పోలీసులు నిరంతరం పోరాడుతున్నారని ఆయన అన్నారు.

➤ మెయిన్‌లో..



# రోడ్డు మరమ్మత్తు పనులకు శ్రీకారం

**సొంత నిధులతో ముళ్ళ పొదలను తొలగించిన గిరిజన ఐక్యవేదిక కోఆర్డినేటర్ కొర్ర కృష్ణ నాయక**

**తలకొండపల్లి అక్టోబర్ 21(జనంసాక్షి):** మండల పరిధిలోని హర్యానాయక్ తండా నుండి పెద్దూరు తండా వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు భారీగా పెరిగి వాహనదారులు ప్రయాణించడానికి ఇబ్బందిగా తయారైంది. సోమవారం బారాస యువ నాయకులు గిరిజన ఐక్యవేదిక కోఆర్డినేటర్ కొర్ర కృష్ణ నాయక్ వాహనదారులకు ఇబ్బంది లేకుండా ప్రయాణికులు సురక్షితంగా వెళ్లాలని ఆకాంక్ష మేరకు తన సొంత నిధులతో జెసిబి,తో ముళ్ళ పొదలను తొలగించి,రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి గుంతలను కూడా పూడ్చి రహదారికి మరమ్మత్తుల పనులు చేపట్టారు.ఈ ముళ్ళ పొదల వల్ల గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్నట్లు తెలిపారు.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మరమత్తు పనులు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్.రాములు నాయక్, ఎమ్.రవి, వెంకటేష్ నాయక్, ఈ.వెంకటేష్, హరి దేవ్, రాజు కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూనె పంటలు పండిస్తేనే లాభదాయకం

- రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతులకు ఉచితంగా పొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేసిన అధికారులు

**తలకొండపల్లి అక్టోబర్ 21(జనంసాక్షి):**
రైతులు ఆర్థికంగా ఎదగాలంటే నూనె గింజలు, వేరుశెనగ, పొద్దు తిరుగుడు,ఆయిల్ ఫామ్ పంటలను పండిస్తేనే లాభదాయకమని, రైతులు వాటినే ఎక్కువగా సాగు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలంలో పడకల్, తలకొండపల్లి రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో ముఖాముఖి మాట్లాడి వ్యవసాయం పట్ల తగు సూచనలు చేశారు.

➤ లోపలి పేజిలో



# నార్సింగిలో ఘనంగా యాదవుల సదర్ ఉత్సవాలు





- మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవం

**నార్సింగి,అక్టోబర్21 (జనంసాక్షి):** నగర శివారు నార్సింగిలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నార్సింగ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి హాజరై దున్నలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం దీపావళి సందర్భంగా నిర్వహించే ఈ సదర్ ఉత్సవాల్లో హర్యానా రాష్ట్రం నుండి భారీ దున్నపోతులను తీసుకువచ్చి పూలమాలలు, వెండి ఆభరణాలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అంతకు ముందు నార్సింగి మాజీ కౌన్సిలర్ అరుణ జ్యోతి, వెంకటేష్ యాదవ్ కలిసి దున్నలకు పూజలు చేసి శ్రీకారం చుట్టారు. నిర్వహించిన దున్నపోతుల ఊరేగింపులో హర్యానా రాష్ట్రం నుండి తీసుకువచ్చిన భారీ దున్నలను పూలమాలలు, వెండి ఆభరణాలు, రంగురంగుల వస్త్రాలతో అలంకరించారు. వీధుల వెంట ఊరేగింపుగా సాగిన ఈ దున్నపోతులు ఆకర్షణగా నిలిచాయి. డిజే సౌండ్స్, బ్యాండ్ మేళాలు, సంప్రదాయ వాయిద్యాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం డిజే సౌండ్స్, బ్యాండ్ మేళాల నడుమ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కొండల్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ లు స్టెప్పులేసి సందడి చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, సదర్ ఉత్సవం యాదవ సమాజ గౌరవానికి ప్రతీక అని అన్నారు. పశువులను ఆరాధించే యాదవులు దున్నపోతులను దేవతలుగా భావించి ప్రతీ ఏడాది దీపావళి పండుగ రోజున, మరి కొంతమంది మరుసటి రోజు వేడుకను కుటుంబ పండుగలా జరుపుకుంటారని తెలిపారు. నార్సింగిలో ఈ సంప్రదాయం 30 ఏళ్లుగా కొనసాగుతుందనీ, మత జాతి భేదాలు లేకుండా అందరూ పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. గ్రామంలో నిర్వహించిన ఈ సదర్ లో ఆకర్షణీయంగా అలంకరించిన దున్నపోతుల విన్యాసాలు, ఊరేగింపులో ప్రదర్శించిన చాకచక్యాలను చూసి ప్రజలు హర్షధ్వానాలతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొర్ల రాజేష్ యాదవ్, నార్సింగ్ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాల భైరవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఉప్పల్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** అమావాస్య సందర్భంగా ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ యంఎస్‌యప్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**ఓయూ అక్టోబర్ 21 (జనంసాక్షి):** తార్నాక పరిధిలోని ఓయూ పి జి ఆర్ సి డి ఎడ్యుకేషన్ సెమినార్ హాల్లో యం ఎస్ యప్ కార్యకర్తల ఆధ్వర్యంలో తెలంగాణ కార్యవర్గ సమవేశం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ. సి జై ఐ బి.ఆర్. గవాయ్పై అనాగరిక దాడిని నిరసిస్తూ ఈ నెల 27న చలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవ మహా ర్యాలీలో వేలాదిగా విద్యార్థులు భాగస్వామ్యులై ర్యాలీని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. యంఎస్‌యప్ కార్యకర్తల ఉన్నారు.

## ఉప్పల్లో భర్త వేధింపులు కారణంగా భార్య ఆత్మహత్య

**ఉప్పల్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** ఉప్పల్లో భర్త వేధింపులు తాళలేక భార్య సప్న (27) ఆత్మహత్య చేసుకుంది. ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామానికి చెందిన సప్న, మొరిపిరాళ్లకు చెందిన ఉపేందర్ చారితో 9 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ముగ్గురు పిల్లలున్నారు. రామంతపూర్లో నివసిస్తూ కార్పెంటర్గా పనిచేస్తున్న ఉపేందర్తో తరచూ తగాదాలు జరిగేవి. ఆదివారం రాత్రి గొడవ అనంతరం సప్న చీరతో ఉరివేసుకుంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

## రామంతపూర్ మామిడాకులు తెంపుతూ మృతి



**ఉప్పల్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** దీపావళి పర్వదినం రోజు ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసు కుంది. పోలీసులు ప్రకారం. రామంతా పూర్ ఆనంద్నగర్లో మామిడాకులు తెంపుతూ జారిపడి వాచ్మెన్ నరసింహ (56) దుర్మ రణం పాలయ్యాడు. దీపావళికి తోరణాలు కట్టడా నికి రెండంతస్తుల భవనంపై ఆకులు తెంపుతూ కాలుజారి కిందపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**ఉప్పల్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌కి దీపావళి శుభాకా ంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి. దీపావళి పండుగ సందర్భంగా మహేశ్ గౌడ్‌ని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్,నర్స రెడ్డి బూపతి రెడ్డి.

## ఆర్థిక ఫలితాలు-25 ప్రకటించిన కరూర్ వైశ్యా బ్యాంక్

**ఖైరతాబాద్, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** కరూర్ వైశ్యా బ్యాంక్-2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికం, అర్ధ సంవత్సర ఆర్థిక ఫలితాలను ప్రకటించినట్లు మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ రమేష్ బాబు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడు తూ రెండవ త్రైమాసికం ముగింపులో బ్యాంక్ వ్యాపారంలో రూ.2 లక్షల కోట్ల మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించడం హర్షనీయం అన్నారు. ముఖ్యంగా గత మూడున్నర సంవత్సరాల్లో బ్యాంక్ రూ.75,000 కోట్ల వ్యాపారాన్ని జోడించిందన్నారు. కీలక కొలమానాలకు సంబంధించి నిర్వ హణ కార్యక్రమాలు సమర్థవంతంగా ముందుకు సాగు తున్నట్లు ఈ పురో గతి చూపిస్తుందన్నారు. బ్యాంక్, వ్యాపార వృద్ధి, లాభదాయకత, ఆస్తి నాణ్యత పరంగా తన స్థిరమైన మరియు ఆరో గ్యకరమైన పనితీరును కొన సాగిస్తోందని అన్నారు. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.716 కోట్లతో పోలిస్తే ఈ త్రైమాసికంలో నిర్వహణ ఖర్చులు రూ. 756 కోట్ల ని తెలిపారు. 30 సెప్టెంబర్ 2024 నాటికి, బ్యాంక్ నెట్‌వర్క్ 841 శాఖలు, 1 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్, 2,208 ఎటిఎంలు, నగదు రీసైక్లర్లతో వినియో గదారులకు అందుబాటులో వున్నాయని అన్నారు. ఈ సంవత్సరం సెప్టెం బర్ 30 నాటికీ 895 శాఖలు, 1 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ 2,225 ఎటిఎంలు, నగదు రీసైకిల్లర్లు అందుబాటు లో వున్నాయని అన్నారు.

## గ్రామాలలో దీపావళి సంబరాలు

**మొయినాబాద్ అక్టోబర్ 21 (జనంసాక్షి) :** దీపావళి సంబరాలను గ్రామాలలో చిన్నలు పెద్దలు కలిసి సంతోషంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలను సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు దీపావళి పం డుగ పురస్కరించుకొని మహిళలు వారి వారి ఇండ్లకు పూల తోరణాలు మామి డి కొమ్మలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నలు పెద్దలు యువకులు టపాకులు కాలుస్తూ సంబరాన్ని పంచుకున్నారు. రాత్రివేళల్లో టపాకుల వెలుగులు మోతలు ఎంతో ఆనందాన్ని పంచాయి. దీంతో దీపావళి పండుగ ఆనందం మధ్య ప్రజలు జరుపుకోవడం జరిగింది.



## ఘనంగా పోలీసుల అమరవీరుల దినోత్సవ వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** పోలీసు విదులు నిర్వహిస్తు అసువులు బాసిన పోలీసులు ఎంతో బాదాకరమని సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం శామీర్ పేట్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అఫ్జల్ ఖాన్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్క రించుకుని ఐపిఎస్ ఉమేష్ చంద్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒక నిమిషం మౌనం పాటించారు. అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ లో పోలీసు కానిస్టేబుల్ ముష్కరుని చేతి లో హతం కావటం బాధాకరమని తెలిపారు. తెలంగాణ లో ముష్కరుల చేతిలో ఎంతో మంది పోలీసులు విదులు నిర్వహిస్తు అసువులు బాసటం ఎంతో బాదాకరమని, ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు ఉపాధ్యాయులు పి నర్సింహా రెడ్డి, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**మోమిన్ పేట, అక్టోబర్ 21 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మోమిన్ పేట్ మండల మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మోమిన్ పెట్ మండల మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడు తూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ లాంటి అనేక పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవ ర్గం ప్రజ లు అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు.

# ఘనంగా ఏఆర్ ఫౌండేషన్ అధినేత రేవంత్ రాజ్ బర్త్ డే వేడుకలు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** ప్రముఖ సామాజిక వేత్త, ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేవంత్ రాజ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, ఫౌండేషన్ నిర్వాహకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రేవంత్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధి లింగంపల్లి గ్రామంలో ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటుచేయడం జరిగింది. సదరు హెల్త్ క్యాంప్‌లో వివిధ వైద్య విభాగాలకు చెందిన వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు రోగులకు వారు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేవంత్ రాజ్ మాట్లాడుతూ... ప్రతీయేటా ఫౌండేషన్ తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఈసారి కూడా హెల్త్ క్యాంప్ ను నిర్వహించి స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా షుగర్, బిపి, కంటి, దంత, కిడ్నీ, గైనకాలజీ విభాగాల వైద్యుల ద్వారా తగిన పరీక్షలు నిర్వహించి వందలాది మందికి మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మున్ముందు కూడా ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలును కొనసాగిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా రోహిత్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్టులు సామాజిక సేవకులు కార్పొరేటర్లు స్థానిక నాయకులు క్యాంపుకు హాజరై ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలను వ్యక్తం చేశారు.

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపు ఆపాలి

- కొడంగల్ అభివృద్ధికి వికేంద్రీకరణ అవసరం
- కేడీపీ జేఏసీ కమిటీ డిమాండ్
- మూతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ



**కొడంగల్, అక్టోబర్ 21 (జనంసాక్షి):** అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను కోడంగల్ లో నిర్మించాలని లగచర్లలో నిర్మించనున్న ఇండస్ట్రియల్ క్యారిడర్ ను అక్కడే ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటాయని కెడిపి జేఏసీ కన్వీనర్ కోట్రికే లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు లు అన్నారు, మంగళవారం కోడంగల్ లోని కే డి పీ జేఏసీ ఆధ్వర్యంలో వినాయక చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ముత్తులకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ లో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పాఠశాలలను నిర్మిస్తామని చెప్పి మాట మార్చి లగచర్లకు తరలించడం కోడంగల్ ప్రాంతానికి ద్రోహం చేయడమే అన్నారు, కొడంగల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన శాసనసభ్యులు రేవంత్ రెడ్డి నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించి అభివృద్ధి చేసుకుంటే కోడంగల్ పై ఎందుకు వివక్ష చూపుతున్నారన్నారు, 15 రోజులుగా కెడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు, కోడంగల్ అనేక రోజులుగా వెనుకబాటుకు గురైందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం నుండి గెలుపొందడంతో అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తే ఇప్పుడు కాలేజీల తరలింపుతో కొడంగల్ అభివృద్ధికి భవిష్యత్తులో నోచుకోదన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో అభివృద్ధి చేసి ఈ ప్రాంతపై తన ప్రేమను చాటుకోవాలన్నారు, అనేక సంవత్సరాలుగా వెనుకబాటుకు గురవుతున్న కొడంగల్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అభివృద్ధి జరిగితే భవిష్యత్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు చిరస్మరణీయంగా మిగిలిపోతుందన్నారు, ఈ ప్రాంతం నుండి అనేక సంవత్సరాలుగా వలసలు వెళుతున్నారని విద్య, వైద్యానికి నోచుకోవడం లేదన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం విద్య, వైద్యం అందడంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకుంటుందన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నవాజ్, ఎస్ఎం. గౌసన్. పవన్. రమేష్ బాబు. భీమ రాజ్. సూర్య నాయక్. చెవిటి శ్రీనివాస్. పకీరప్ప. శివకుమార్. దసప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీరైతు సంఘం మండల అధ్యక్షుడు బొక్క వెంకట్ రెడ్డి**

**దారి పొడువున చాకలి శ్రీశైలం సొంత డబ్బులతో వీధి దీపాల ఏర్పాటు**



**మొయినాబాద్ అక్టోబర్ 21 (జనంసాక్షి):** గ్రామ అభివృద్ధిలో అందరూ కృషి చేసినప్పుడే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం మండల అధ్యక్షుడు బొక్క వెంకట్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ల్కట్ట గ్రామానికి చెందిన ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాకలి శ్రీశైలం సొంత డబ్బులతో గ్రామం నుంచి తోలుకట్ట గేటు హైవే రహదారి చౌరస్తా వరకు దారిపొడిన వీధి దీపాల ఏర్పాటును నిర్వ హించారు సొంత డబ్బులతో ఏర్పాటుచేసిన వీధి దీపాల ప్రారంభోత్సవ కార్యక్ర మాన్ని దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సరదా నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య లు పాల్గొని చాకలి శ్రీ శ్రీశైలం తో కలిసి వీధిలైట్లను ప్రారంభించారు అనంతరం శ్రీశైలం ను గ్రామస్తులతో కలిసి నాయ కులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి వేళల్లో తోల్క ట్ట గ్రామం నుంచి హైవే రహదారి బీజాపూర్ హైదరాబాద్ రోడ్డుకి వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు అదేవిధంగా నగరం నుంచి వివిధ ప్రాంతాల నుంచి గ్రామానికి నడుచుకుంటూ వచ్చే ప్రజలకు ఎంతో అంధకారం ఉండే దని పేర్కొ న్నారు సాకలి శ్రీశైలం సొంత డబ్బులతో దారిపడున వీధి దీపాలు ఏర్పాటు చేయడం మంచి ఆలోచనని ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అప్సర్ అమిత్ ఖాన్ కె బిక్షపతి మ్యాజిక్ ఆప్షన్స్ సభ్యులు బిలాల్ అలీమ్ సిరాజ్ మల్లేష్ శీను జంగయ్య గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# గురుకుల పరిరక్షణ సమితి గురుకుల సంరక్షణ కోసం ముందడుగు

**ఘట్కేసర్, అక్టోబర్, 21 (జనంసాక్షి):** గురుకుల్ పరిరక్షణ చర్యల గురించి గురుకుల్ కి పూర్వ వైభవం తేవడానికి ఒక సంకటిత దీక్షతో ముందుకెళ్తున్న గురుకుల పరిరక్షణ సమితి రాజ్యసభ సభ్యులు కోవ లక్ష్మణ్, ఆర్య సమాజ్ సభ్యులు విఠల్ రావు ఆర్యని కలిసి గురుకుల్ పరిస్థితిని, జరుగుతున్న పరిణామాలను వివరించడం జరిగింది. వారు తక్షణమే స్పందించి త్వరలో ఆర్య సమాజ్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని సభ్యులకు తెలియజేయడం జరిగింది. సానుకూల నిర్ణయం తీసుకుంటామని గురుకుల్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం సభ్యులు లక్ష్మణ్ కి విఠల్ రావు ఆర్య కి శాలువాతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ రైతు సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, అడ్వకేట్ రాఘవ రెడ్డి, అంకం సురేష్ యాదవ్, విక్రాంత్ రెడ్డి, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు కృషి



**ఘట్కేసర్, అక్టోబర్, 21 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు కృషి చేయాలని.. రహమత్ నగర్ డివిజన్లో మహమ్మద్ ఫంక్షన్ హాల్లో బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు గడ్డం వివేక్, వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు అజారుద్దీన్, రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కి ప్రజల్లో పెరుగుతున్న మద్దతు ను భరించలేక బిఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి పాల్పడుతుందని వ్యాఖ్యానించారు. ఈ ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బూత్ స్థాయి లో బలమైన కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి తోడ్పడేందుకు, ప్రజల ఆకాంక్షలకు న్యాయం జరిగేందుకు తనను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూతు కమిటీ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

# నార్సింగి చెరువులో దుర్ఘటన : ఇద్దరు మృతి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 21 (జనంసాక్షి):** నార్సింగి పరిధిలోని పీరం చెరువు గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి ప్రకారం పీరం చెరువుకు చెందిన యూసుఫ్ బీ (60), ఆమె మనుమరాలు సబియా (10) చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లారు.బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో ఇద్దరు జారిపడి మునిగి మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులుని బయటకు తీసినా అప్పటికే ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది. ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు, మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను

# నేటి సమాజం గుర్తు చేసుకోవాలి

- సీఐ నందీశ్వర్ రెడ్డి
- యాచారంలో జోవియల్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ




**యాచారం, అక్టోబర్ 21 (జనంసాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరి శాంతి భద్రతల పరిరక్షణలో అసువులొడ్డిన పోలీస్ అమర వీరుల త్యాగాలను నేటి సమాజం గుర్తు చేసుకోవాలని సిఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళ వారం పోలీసులు జోవియల్ స్కూల్ విద్యార్థులతో కలిసి. పోలీస్ స్టేషన్ నుంచి యాచారం చౌరస్తా వరకు భారీగా ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. విధినిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన అమర పోలీసుల స్మృత్యర్థం ప్రతి ఏటా అక్టోబర్ 21న అమర పోలీసుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విధి నిర్వహ ణలో పోలీసుల పనితీరును తప్పకుండా కొనియాడాలన్నారు. నిరంతరం శాంతి భద్రతలపై పోలీసులు దృష్టి సారించడం వల్లే నేడు సమాజం సురక్షితంగా ఉంద న్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# క్రిష్టన్ ఆశ్రమంలో ఓ మానసిక వికలాంగుడు అదృశ్యం



**శామీర్ పేట (జనంసాక్షి):** క్రిస్టన్ ఆశ్రమంలో ఉంటున్న ఓ మానసిక వికలాం గుడు అదృశ్యమైన ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం శామీర్ పేట మండల కేంద్రంలోని స్పెషల్ హోమ్ ఫర్ డిజబుల్డ్ చిల్డ్రన్ ఆశ్రమంలో నివాసముంటు న్న బాలుడు అకాష్ (14) కనిపించకుండా పోయాడని ఆ బాలుడు మానసిక వికలాంగుడు, సరైన రీతిలో మాటలు మాట్లాడలేడు. తన పేరు, కొన్ని మాటలు మాత్రమే మాట్లాడగలడని ఆశ్రమం సూపర్ వైజర్ రాజన్ బెహరా పిర్యాదు చేశాడని తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి అకాష్ (14) ఎత్తు: 4 అడుగుల 5 అం గుళాలు, వర్ణం: మధ్యస్థ, ముఖం: గుండ్రంగా ఉంటుంది. క్రీమ్ రంగు చొక్కా, నీలం రంగు ప్యాంటు దుస్తులు ధరించి ఉన్నాడని ఆచూకీ తెలిసిన వారు శామీర్ పేట పోలీస్ స్టేషన్‌లో తెలుగలరు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఘట్కేసర్‌లో రాజ బోయిన యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవం







**ఘట్కేసర్, అక్టోబర్, 21 (జనంసాక్షి):** దీపావళి పండుగ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షు డు రాజ బోయిన యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ , మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్. ఈ సందర్భంగా ముల్లి పావని జంగయ్య యాదవ్, గేదెలను పూల దండలతో అలంకరించి, కొమ్ములకు రంగులు వేసి, వీధుల గుండా ఊరేగిస్తారు. తరచుగా తీన్ మార్ స్పెషల్ యాదవ్ బ్యాండ్ శబ్దాలకు జనసమూహం నృత్యం చేస్తుంది. జంతువులను కొన్నిసార్లు వాటి వెనుక కాళ్ళపై పైకి లేపడానికి ప్రోత్సహిస్తారు. సదర్‌ను 1946 లో హైదరాబాద్‌లోని నార్యంగుడ వైఎంసిఎలో దివంగత సాలంద్రి న్యాయమ్ చౌదరి మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. కాలక్రమేణా హైదరాబాద్‌లోని అనేక ఇతర ప్రాంతాలలో వారి చౌదరి సదర్‌లను నిర్వహించినప్పటికీ, నారాయణగూడ వైఎంసిఎ సదర్ (రెడ్డి మహిళా కళాశాల సమీపంలో) దాని చరిత్ర, ప్రజాదరణ కారణంగా అత్యధిక జనాన్ని ఆకర్షిస్తుంది. అందుకే దీనిని పెడ సదర్ అని పిలుస్తారు . నారాయణగూడ వైఎంసిఎ సదర్‌ను 1946 నుండి ఇప్పటివరకు దాని వ్యవస్థాపకుడు దివంగత శ్రీ సాలంద్రి న్యాయమ్ చౌదరి, మల్లయ్య యాదవ్, తరువాత అతని కుటుంబ సభ్యులు నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు. గోవర్ధన పూజ లో ఇది ఒక రకం. ఈ ఆచారంలో, ఆవు పేడను మూల పొరగా చల్లి దేవత (లక్ష్మీ పూజ)ను తయారు చేస్తారు, తరువాత రెండవ పొరగా రంగోలి అలంకరణను జోడిస్తారు. పై పొరలో ఉబ్బిన బియ్యం, తీపి మిఠాయి మరియు అలంకరించిన కుండలతో ఒక పర్వతాన్ని తయారు చేస్తారు. విగ్రహాన్ని పూర్తి చేసిన తర్వాత, పైన ఒక మట్టి దీపం (దియ) ఉంచుతారు. ఇది గోవర్ధన గిరిని సూచిస్తుంది. ఈ కవాతులో గేదెలు ప్రధాన ఆకర్షణగా నిలు స్తాయి. ఎందుకంటే ఈ సమాజం జీవనోపాధి కోసం పశువులపై ఆధారపడి ఉంటుంది. వారు ప్రధానంగా నీటి గేదెలు, ఆవులను కలిగి ఉన్న పశువుల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ఎద్దులను ప్రధానంగా పెద్ద ఎత్తు, బరువు మరియు శరీర పొడవు కోసం పెంచుతారు. వాటి ఆడ పిల్లలు ఇచ్చే పాలు పరిమాణం ద్వారా కూడా అవి మంచివిగా పరిగణించబడతాయి. లుక్స్, వయస్సు, కొమ్ము శైలి, తోక పొడవు వంటి ఇతర వివరాలు పరిగణించబడతాయి. అందువల్ల సదర్ ఈ ప్రత్యేక ఎద్దులను మిగిలిన సమాజానికి ప్రదర్శించడానికి ఒక సందర్భంగ తెలిపారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ యాదవ్, అబ్బసాని సత్యనారాయణ, అబ్బసాని ఆంజనేయులు, లంబ రాములు యాదవ్, మామిండ్ల చిత్తరి యాదవ్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గాజుల వీరేందర్ యాదవ్, కృష్ణ యాదవ్, అబ్బా సాని పొన్నయ యాదవ్, నుచ్చు మల్లేష్ యాదవ్, లంబా సత్యనా రాయణ యాదవ్, లంబా శ్రీనివాస్ యాదవ్, మామిండ్ల యాదగిరి యాదవ్, మేకల జగన్ యాదవ్, బత్తుల నరేష్ యాదవ్, మనుక శివకుమార్ యాదవ్,దాసరి గణేష్ యాదవ్, కన్నె శంకర్ యాదవ్, వేల్పుల శివకుమార్ యాదవ్, బోయిన శ్రీనివాస్ యాదవ్, లంబా హరినాథ్ యాదవ్, అందేలా అభిలాష్ యాదవ్,అంకం సురేష్ యాదవ్, అంకం రాజు యాదవ్, అంకం శ్రీనివాస్, వేల్పుల కరుణా కర్ యాదవ్, గోదా లక్ష్మణ్ యాదవ్, గోదా శివ యాదవ, గాజుల కృష్ణ యాదవ్, లింగయ్య యాదవ్, వేల్పుల నర్సింగ్ రావు యాదవ్, మనుక కిరణ్ యాదవ్, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# యువత గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలి

- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం తాజా మాజీ ఉపాధ్యక్షురాలు మంజుల రవి యాదవ్
- హిమాయత్ నగర్‌లో శాంతి యువజన సంఘం ఎన్నికల్లో గెలుపొందిన కుమ్మరి విఠల్ కు ఘన సన్మానం



**మొయినాబాద్ అక్టోబర్ 21 (జనంసాక్షి) :** గ్రామాలు అభివృద్ధి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర మహిళ సర్పంచుల సంఘం తాజా మాజీ అధ్యక్షురాలు హిమాయత్ నగర్ తాజా మాజీ సర్పంచ్ ముదిగొండ మంజుల రవి యాదవ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో శాంతి యువజన సంఘం అధ్యక్షుని కోసం ఎన్నికలు నిర్వహించగా ఎన్నికల్లో ఆ గ్రామానికి చెందిన కుమ్మరి విఠల్ 49 ఓట్లతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా శాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో హెూరా హెూరీగా ఇద్దరు పోటీ పడగా అందులో 527 ఓట్ల గాను 253 ఓట్లు సాధించి ఘన విజయం సాధించడంతో ముదిగొండ మంజుల రవి యాదవ్ విఠల్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ఆలోచనతో ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు. ఎవరో ఏదో చెప్పారని చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని పేర్కొన్నారు. బిసి శాంతి యువజన సంఘంలో ఎన్నికల ఓటింగ్ ద్వారా కుమ్మరి విఠల్ భారీ మెజార్టీతో గెలుపొందడం అభినందనీయ విషయమని విఠల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన వారిలో శాంతి యువజన సంఘం ఉపాధ్యక్షులు బుర్రకాయల సురేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వడ్ల కాళిదాస్ చారి సలహాదారులు కుమ్మరి పాండులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ గ్రామ పెద్దలు యువకులు నాయకులు పాల్గొన్నారు.

# దోమ మండలంకు మరో బ్రాంచ్ ఏర్పాటు చేయండి

**దోమ మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి**

**దోమ అక్టోబర్ 21 (జనంసాక్షి):** ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ నితి న్ ను కోరిన దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి దోమ ఖాతా దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దోమ మండలం కు అదనపు ఎస్బీఐ బ్రాంచ్ ను ఏర్పాటు చేయాలనీ ఎస్బి ఐ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ నితిన్ ను దోమ మండల సర్పంచ్ల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి కోరారు. మంగళవారం దోమ ఎస్ బీ ఐ బ్యాంకు సందర్శనకు వచ్చిన రీజినల్ మేనేజర్ తో మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి కాసేపు మాట్లాడారు. బ్యాంకు లో ఉన్న ఖాతా దారుల ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలిపారు.దోమ మండలం కు ఒకటే ఎస్ బీ ఐ బ్రాంచ్ ఉండడం తో సర్వీస్ ఏరియా ఖాతా దారులు లావాదేవీల కోసం రోజంతా వేచి చూసే రోజులు ఉన్నాయని ఈకె వైసీ ఆధార్ అప్డేట్ మొబైల్ లింక్ ఖాతాల పునరుద్దరణ ఖాతాల ప్రారంభం వంటి చిన్న చిన్న పనులకు కూడా నెలల కొద్దీ సమయం తీసుకుంటున్నారు.



అలాగే దోమ మండలంలో దాదా పు ఇరవై వేల మంది రైతుల ఖాతా దారులు ఉండడంతో వ్యవ సాయ రుణాలకు కమర్షియల్. ప్రభుత్వ విద్యార్థుల ఇతర సేవింగ్స్ ఖాతాదారులు దాదాపు యాభై వేల వరకు ఉండొచ్చు అని రాజిరెడ్డి తెలి పి ఇక్కడ స్టాప్ కూడా సరిపడ లేదని మండలంలో ఎక్కడైనా సరే ఒక అదనపు బ్రాంచ్ ఇవ్వాలని కోరగా రీజినల్ మేనేజర్ నితిన్ మాట్లాడుతూ ముప్పై వేల లోపు విడ్రాలు సీఎస్‌పిల ద్వారా చెల్లింపులు ఉంటాయని దోమ మండల ంలో పన్నెండు సీఎస్‌పిలు ఉన్నాయని చెపుతు జరిగే లావా దేవీలను బట్టి నిర్ణయం ఉంటుంది మేనేజర్ ను అడిగి తెలుసుకొని వారికీ సమావేశం చిన్న చిన్న పనులు నితిన్ కోరారు.

# నూనె పంటలు పండిస్తేనే లాభదాయకం

- రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- రైతులకు ఉచితంగా పొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేసిన అధికారులు



**తలకొండపల్లి అక్టోబర్ 21(జనంసాక్షి):** రైతులు ఆర్థికంగా ఎదగాలంటే నూనె గింజలు, వేరుశెనగ,పొద్దు తిరుగుడు,ఆయిల్ ఫామ్ పంటలను పండిస్తేనే లాభదాయకమని,రైతులు వాటినే ఎక్కువగా సాగు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలంలో పడకల్, తలకొండపల్లి రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో ముఖాముఖి మాట్లాడి వ్యవసాయం పట్ల తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..ప్రభుత్వపరంగా రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని తెలిపారు.జాతీయ నూనె గింజల పథకం కింద మేలిరకం వేరుసశెనగ విత్తనాలు,పొద్దు తిరుగుడు విత్తనాలను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా పంపిణీ చేశామన్నారు.ఇతర పంటల కంటే నూనె గింజలు పండిస్తే మంచి డిమాండ్ ఉంటుందన్నారు.అలాగే తలకొండపల్లి మండల పరిధి లోని పడకల్ క్లస్టర్ పరిధిలోని లింగ రావుపల్లి, పడకల్,దేవుని పడకల్,రామకృష్ణాపురం,లక్ష్మీ తండా గ్రామాలలో సుమారు 500 ఎకరాలను గుర్తించి రైతులకు 13 క్వింటాల్లా74 కిలోలు పొద్దుతిరుగుడు విత్తనాలను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందజేసినట్లు జిల్లా ఏడిఏ పద్మజ,ఏడిఏ శోభారాణి,లు తెలిపారు.తలకొండపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడారు .పడకల్ పిఎసిఎస్ లో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా ఒక రైతు నుండి 6 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేసే లిమిట్ ను తొలగించి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసే విధంగా అనుమతులు ఇవ్వాలన్నారు.ఒక నెలపాటు కొనుగోలు కేంద్రాన్ని రైతులకు అందుబాటులో ఉంచాలని మంత్రిని కోరారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**తలకొండపల్లి అక్టోబర్ 21 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మంగళవారం తలకొండపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో విది నిర్వహణలో అమరుడైన పహిముద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎ ంతోమంది పోలీసులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు.విధుల్లో ప్రాణాలు వదిలిన వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.కార్యక్రమంలో ఎస్సై శేఖర్,హెడ్ కానిస్టేబుల్ హిమ వంత్ రావు,కానిస్టేబుల్స్ మహేష్, జాషువా, రమేష్,శ్రీనివాస్,కవిత, , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.